


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** జనవరి 06 ,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరందక్షిణాయనం – హేమంత ఋతువుమార్గశిర మాసం – బహళ పక్షంతిథి: దశమి రా8.47 వరకువారం: శనివారం (స్థిరవాసరే)నక్షత్రం: స్వాతిసా6.17 వరకు యోగం: ధృతి తె3.49 వరకు కరణం: వణిజ ఉ.8.18 వరకుతదుపరి విష్టి రా8.47 వరకువర్జ్యం:రా12.08– 1.48దుర్ముహూర్తం ఉ.6.35 – 8.03అమృతకాలం:ఉ8.55 – 10.37 రాహుకాలం:ఉ09– 10.30 యమగండ/కేతుకాలం:మ1.30 –3.00 సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 109 వైఎస్ఆర్/కడప శనివారం 06 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 109 YSR/KADAPA Saturday, 06 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# భారత్ ఆర్థిక వృద్ధి భేష్..

### చైనా అధికార పత్రిక ప్రశంస



దిల్లీ: జనవరి 05 (తరణం బ్యూరో)భారత్ ఆర్థిక వృద్ధిని చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ ప్రశంసించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం వ్యూహాత్మకంగా ఎదుగుతోందని, ప్రపంచవేదికపై క్రియాశీలంగా మారిందని కొనియాడింది.ఈ మేరకు 'భారత్ నరేటివ్' పేరుతో కథనం ప్రచురించింది. ఇందులో బలమైన ఆర్థిక వృద్ధి, అంతర్జాతీయ సంబంధాలు, చైనాతో వైఖరిలో మార్పు తదితర అంశాలను ప్రస్తావించింది. గతంలో చైనాతో వాణిజ్య సమతుల్యత లోపించినప్పుడు ఆ దేశం ఎలాంటి చర్యలు తీసుకుంటుందా?అని భారత్ ఆలోచించేదని, కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని పేర్కొంది. ఎగుమతి సామర్థ్యంపై దృష్టి సారిస్తోందని కథనం స్పష్టం చేసింది.రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో ప్రజాస్వామ్య ఏకాభిప్రాయం ఉండాలని చెప్పే స్థాయి నుంచి భారతీయతను వివరిస్తూ దానిని హైలైట్ చేసే స్థాయికి చేరుకుందని గ్లోబల్ టైమ్స్ తెలిపింది. ప్రస్తుత ప్రజాస్వామ్య రాజకీయాలపై భారత్ మూలాల ప్రభావం ఎక్కువగా ఉందని జనవరి 2న వెలువడిన కథనంలో పేర్కొంది. భారత విదేశాంగ విధానాన్ని కూడా చైనా మీడియా ప్రశంసించింది. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమెరికా, జపాన్, రష్యా తదితర దేశాలతో పాటు కీలక ప్రాంతీయ కూటములతో సంబంధాలు మెరుగుపడ్డాయని, భారత్ అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఇది కూడా కారణమని చెప్పుకొచ్చింది. తనని తాను ప్రపంచ శక్తిగా పరిగణించుకుంటున్న ఇండియా.. గత పదేళ్లలో వ్యూహాత్మకంగా ఎదిగిందని పేర్కొంది. అంతర్జాతీయ సంబంధాల చరిత్రలో ఇలాంటి మార్పు చాలా అరుదుగా కనిపిస్తుందని, బలమైన శక్తిగా ఎదుగుతున్న భారత్.. నూతన భౌగోళిక రాజకీయ అంశంగా మారిందని తెలిపింది.

# పప్పు సేకరణకు పోర్టల్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా



ఢిల్లీ : జనవరి 05 (తరణం బ్యూరో)తుర్ దాల్ (పప్పు) కొనుగోలు పోర్టల్‌ను కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రారంభించారు. దీని ద్వారా రైతులు రిజిస్టర్ చేసుకుని, తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధర లేదా మార్కెట్ ధరకు నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌కు విక్రయించవచ్చుఉరద్, మసూర్ దాల్, అలాగే మొక్కజొన్న రైతులకు భవిష్యత్‌లో ఇలాంటి కేంద్రమే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. పోర్టల్ ద్వారా పప్పు విక్రయించినందుకు 25 మంది రైతులకు డిబిటి (ప్రత్యక్ష నగదు బదిలీ) ద్వారా దాదాపు రూ.68 లక్షలను మంత్రి చెల్లించారు. బఫర్ స్టాక్ నిర్వహణ కోసం ప్రభుత్వం తరపున పప్పు ధాన్యాల సేకరణ కింద నాఫెడ్ (నేషనల్ అగ్రికల్చరల్ కొఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా), ఎన్‌సిసిఎఫ్ (నేషనల్ కొఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) సహకారం అందిస్తాయి.

# కెనడాలో భారత కమ్యూనిటీకి బెదిరింపు కాల్స్..

### స్పందించిన భారత్



దిల్లీ: జనవరి 05 (తరణం బ్యూరో)కెనడా లోని భారత జాతీయులకు కొన్ని వారాలుగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ దుండగులు ఈ కాల్స్ చేయడంపై భారత్ స్పందించింది.ఇది ఆందోళనకర అంశమని పేర్కొంది.'కెనడాలోని పౌరులు.. మరీ ముఖ్యంగా భారత జాతీయులకు దోపిడీ కాల్స్ రావడం ఆందోళన కలిగించే అంశం. భారత్–కెనడా చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. ఇదివరకు ఒక ఆలయంపై దాడి జరిగిన విషయం తెలిసిందే. దీనిపై కెనడా పోలీసులు విచారణ జరిపి, మతిస్థిమితం లేని వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు ప్రకటన విడుదల చేశారు. కానీ ఈ తరహా ఘటనలు జరుగుతూనే ఉన్నాయి' అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.ఈ దోపిడీ కాల్స్ కథనాల వేళ అక్కడి అధికారులు విచారణ నిమిత్తం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఇండో–కెనడియన్ కమ్యూనిటీ నిర్వహిస్తోన్న వ్యాపార సంస్థలకు ఈ కాల్స్ వస్తున్నట్లు సమాచారం. ఈ తరహా తొమ్మిది ఘటనలపై దర్యాప్తు జరుగుతోంది.'ఇందులో మేం చేసేదేమీ లేదు: సుప్రీంకోర్టు'గత ఏడాది జూన్‌లో కెనడాలోని సర్రే ప్రాంతంలో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య వివాదం రాజుకుంది. ట్రూడో వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని.. వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే.. నిజ్జర్ హత్య కేసులో ఇద్దరు అనుమానితులను కెనడా పోలీసులు అతి త్వరలోనే అరెస్టు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దాం!

### కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిశానిర్దేశం పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, పార్టీ ప్రధాన కార్యదర్శులతో సమావేశం




న్యూఢిల్లీ: జనవరి 05 (తరణం బ్యూరో)రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఢిల్లీ నుంచి గల్లీ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఒక జట్టుగా కలిసి పనిచేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దిశానిర్దేశం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ అలుపెరుగకుండా క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. అధికార బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిలతో ఖర్గే సమావేశమయ్యారు. పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత, పార్టీ వ్యూహం, మేనిఫెస్టో, సీట్ల సర్దుబాటు, భారత్ జోడో న్యాయ్ యాత్ర తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులకు ఖర్గే పలు సూచనలు చేశారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి బీజేపీ యత్నాలు..కేంద్రంలో అధికార బీజేపీ గత పదేళ్లలో చేసిందేమీ లేదని, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తోందని మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీని ప్రశంసించారు. దేశంలో అమలుకు నోచుకోని సాంఘిక న్యాయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల సమస్యలు, ప్రజల ఆర్థిక పరిస్థితి, కుల గణన తదితర కీలక అంశాలను భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా లేవనెత్తనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ యాత్ర సామాజిక న్యాయ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకువస్తుందని ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీకి తగిన సమాధానం చెప్పాలి..బీజేపీ అబద్ధాలు, మోసాలు, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఖర్గే సూచించారు. 'ఇండియా' కూటమి తరఫున దేశవ్యాప్తంగా 8 నుంచి 10 భారీ బహిరంగ సభలు ఉమ్మడిగా నిర్వహించాలని సూచించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రతూర్పు నుంచి పశ్చిమ భారతదేశం వరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తలపెట్టిన యాత్ర పేరు మారింది. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' అని గురువారం నామకరణం చేశారు. తొలుత భారత్ న్యాయ్ యాత్ర అని పేరుపెట్టారు. ఇప్పుడు అదనంగా జోడో అనే పదాన్ని జోడించారు. రాహుల్ దక్షిణాదిన కన్యాకుమారి నుంచి ఉత్తరాదిన కశ్మీర్ వరకు ఇప్పటికే భారత్ జోడో యాత్ర పూర్తిచేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' రూట్‌మ్యాప్‌ను స్వల్పమార్పులతో ఖరారు చేశారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే యాత్ర 66 రోజులపాటు కొనసాగుతుంది. 6,713 కిలోమీటర్ల మేర బస్సుయాత్ర, పాదయాత్ర నిర్వహిస్తారు. 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 100 లోక్‌సభ నియోజకవర్గాలు, 337 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా యాత్ర జరుగుతుంది. ఇందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 11 రోజులపాటు 1,074 కిలోమీటర్లు యాత్ర సాగనుంది. భారత్ జోడో యాత్ర ఒక బ్రాండ్‌గా స్థిరపడిందని, న్యాయ్ యాత్రలో సైతం జోడోను చేరిస్తే బాగుంటుందని పార్టీ నేతలంతా సూచించడంతో పేరు మార్చారు. ఇందులో న్యాయ్ అనే పదాన్ని రాజ్యాంగ ప్రవేశిక నుంచి స్వీకరించినట్లు జైరామ్ తెలిపా

# లబ్ధిదారులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కావొద్దు:

### సీఎం జగన్



తాడేపల్లి: జనవరి 05 (తరణం బ్యూరో)అర్హత ఉన్న ఏ లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింప చేయాలనే తలంపుతోనే ఈ మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమం ద్వారా 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. ఇలా ఏటా రెండు పర్యాయాలు.. జనవరి–జూన్ మధ్య అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణంతోనైనా మిగిలిపోయిన వారికి జూన్–జూలైలోను.. అలాగే, జూలై నుంచి డిసెంబర్ వరకు మిగిలిపోయిన వారికి డిసెంబర్–జనవరిలో సాయం అందిస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో.. గత ఆగస్టు 2023 నుండి డిసెంబర్ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలు అందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు సీఎం జగన్.దీనిలో భాగంగా సీఎం జగన్ మాట్లాడుతూ..హోలబ్ధిదారులు ఎవ్వరూ సంక్షేమ పథకాలు మిస్ కావొద్దు. ప్రజలకు మన ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుంది. అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి నగదు జమ చేస్తున్నాం. 68, 990 మందికి రూ. 97.76 కోట్లు విడుదల చేస్తున్నాం. పలు పథకాలు అందని వారికి లబ్ధి చేకూరుతుంది. ప్రతి 6 నెలలకోసారి ఈ నిధుల విడుదల కార్యక్రమం ఉంటుంది. గత 55 నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2, 46, 551 కోట్లు అందించాం. ఏ పేదవాడు సంక్షేమ పథకాలు అందకుండా ఉండొద్దనేదే ప్రభుత్వం లక్ష్యం. వలంటీర్లు స్వయంగా వెళ్లి లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించాలి' అని పేర్కొన్నారు.మమ్మల్ని ఈ స్థాయిలో పట్టించుకున్న నాయకుడు మీరేసాంకేతిక కారణాలతో పథకాలు అందని తమలాంటి వారికి తిరిగి మరో అవకాశం ఇస్తూ సంక్షేమాన్ని అమలు చేయడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కారణాలతో సంక్షేమ పథకాలు మిస్ అయిన తమకు మళ్లీ తిరిగి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, గతంలో ఎవ్వరూ ఇలా సంక్షేమ పథకాలు ఇవ్వలేదని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంత బాధ్యతగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుందని, మమ్మల్ని ఈ స్థాయిలో పట్టించుకున్న నాయకుడు మీరేనంటూ లబ్ధిదారులు ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.గతంలో దరఖాస్తు చేసుకుంటే సరిగ్గా రాలేని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఏదైనా కారణాలతో మిస్ అయిన సంక్షేమ పథకాలు మళ్లీ అమలు చేస్తున్నారని, అర్హత ఉంటే చాలు సిఫార్సు లేకుండానే సంక్షేమాన్ని ఇస్తున్నారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఘణంగా ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆవిర్భావ సమావేశం.

### అన్నమయ్య జిల్లా నుండి పలువురు హాజరు.
### విశ్రాంత ఉద్యోగులకు క్రమం తప్పకుండ
### పెన్షన్ వచ్చేలా చూడాలని డిమాండ్.

మదనపల్లె జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయక్, సెక్రటరీ జనరల్ సులు పెద్దన్నగౌడ్ ల ఆధ్వర్యం లో తిరుపతి పట్టణం రాస్ బిల్డింగ్ లో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర స్థాయి ఆవిర్భావ సమావేశము శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఇందులో మదనపల్లి, అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ విశ్రాంత పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ కలిసి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీని బలపరిచారు. అధ్యక్షులు మణికంటె నారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్. ముని గోపాల కృష్ణ, కోశాధికారి తిమ్మయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ గురు నారాయణ చారి, రెడ్డెప్ప, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ లు అన్నమయ్య జిల్లా పరిధిలో మదనపల్లి తరపున తిరుపతి లో జరిగిన రాష్ట్ర స్థాయి ఆవిర్భావ సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్. ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ తమ డిమాండ్లు వ్యక్త పరిచారు. ఇందులో ప్రతి మాసము ఒకటవ తేది మాకు పెన్షన్ జమ అయ్యేటట్లు చూడాలని, పెన్షనర్స్ కు రావలసిన బకాయిలను వెంటనే చెలించే విధంగా చూడాలని కోరారు. మణి కంటె నారాయణ మాట్లాడుతూ పెన్షనర్స్ కు తాత్కాలిక భృతి (ఐ ఆర్ ) రివైజ్డ్ పెన్షన్ ) వెంటనే చెల్లించే విధంగా చూడాలన్నారు. ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు కు






సెంట్రల్ గవర్నమెంట్ మినిమమ్ పెన్షన్ 7500 రూపాయలు చెల్లించా లన్నారు. సీపీయస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్పందిస్తూ అన్ని డిమాండ్లను నెరవేర్చడానికి పూర్తి గా సహాయ సహకారాలు అందిస్తామన్నారు

# పింఛన్ పెంపు. పెద్ద పండుగ..2024 జనవరి నుంచి పెన్షన్ 3,000.

### 31 డివిజన్ కార్పొరేటర్ అజంతుల్లా ఖాన్.



కడప కార్పొరేషన్ జనవరి,5(తరణం విలేఖరి)31 డివిజన్ లోని బ్రాహ్మణ వీధి, లోని ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం నాడు అవ్వాతతలకు 3000 వేల పెన్షన్ పంపిణీ కార్యక్రమంకార్పొరేటర్ అజంతుల్లా ఖాన్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంవిశ్వసనీయతకు అర్థం చెబుతూ, మానవత్వానికి ప్రతిరూపంగా,పెన్షన్లను క్రమంగా 3,000ల వరకు పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నిలబెట్టుకుంటూ రాని అన్నారు 31వ డివిజన్లో మందిపింఛన్లకు15,27,000 రూపాయలు జగనన్న ప్రభుత్వం ఇస్తున్నదని అన్నారుఅవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింతపెంచిఇస్తున్న.వైయస్ఆర్ పెన్షన్ కానుక ఇకపై ప్రతి నెలా 3,00%శీ%



రూపాయలు ఇస్తామని అన్నారుఆధారం లేని అవ్వాతాతలకు, వితంతు, ఒంటరి మహిళలకు, చేనేత, కల్లుగీత కార్మికులకు, మత్స, చర్మకారులుకు అన్నీ తానై అండగా నిలుస్తూ వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిన జగనన్న.,ఇది సంక్రాంతికి ముందే జగనన్న వారికి తెచ్చిన పెద్ద పండుగలిఅని 31 డివిజన్ కార్పొరేటర్ అజంతుల్లా ఖాన్.అన్నారు మనమందరము ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం అంజద్ భాషా కు, సీఎం జగన్ మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వస్తున్నాడని జగనన్న సీఎం గా ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు ప్రెసిడెంట్ గోపాల్, సెక్రటరీ రవి,కన్వీనర్ లు ఐ. భాస్కరరావు, మాలతి గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం గురించి వివరించి, పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేశారు. కార్పొరేటర్ అజంతుల్లా ఖాన్, కార్పొరేటర్ సూర్యనారాయణ ఆర్యవైశ్య పెద్దలుశాలువతోసన్మానించారు.

# ఎమ్మెల్సీ రామచంద్రయ్య ను కలిసిన ఒంటిమిట్ట టిడిపి నేతలు

ఒంటిమిట్ట జనవరి 5 తరణం విలేఖరి ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత ఎమ్మెల్సీ రామచంద్రయ్యను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఒంటిమిట్ట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు ఎమ్మెల్సీ రామచంద్రయ్య స్వగృహంలో కలిశారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు ఆయనకు శాలువ కప్పి, పుష్ప గుచ్ఛము అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన టిడిపి నేతలతో కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఎటు చూసినా అన్ని వర్గాలలో ఆందోళనలు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం ఏమాత్రం వాటిని పట్టించుకోవడంలేదని అన్నారు. రాజంపేట నియోజకవర్గం లో టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు శక్తివంతన లేకుండా కృషి చేయాలని, పార్టీని గెలిపించుకోవడానికి ఇప్పటి నుండే ప్రజలలో తిరగాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియ చెప్పాలని అన్నారు. ఒంటిమిట్ట మండలంలోని ప్రతీ కార్యకర్త, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో గెలుపే లక్ష్యంగా ప్రతి



ఒక్కరూ కృషి చేసి రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క టిడిపి తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫార్మర్ శ్రీనివాసులు, పెన్న పేరూరు గ్రామ సర్పంచ్ బి లక్ష్మీనరసయ్య, రాజంపేట నాయకుడు ఉగ్ర, శివప్రసాద్, రవిశంకర్ ఎల్లయ్య,శ్రీనివాసులు, చిన్నారి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాత లకు అండగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

### మూడు వేల పెన్షన్ పంపిణి చేస్తూ పీలేరు
### ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి.

మదనపల్లె జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అవ్వ తాత లకు అండగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే నని మూడు వేల రూపాయలు పెన్షన్ పంపిణి చేస్తూ పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం పీలేరు నియోజక వర్గం గుర్రంకొండ ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా వృద్ధాప్య పింఛన్లు 3వేలు అవ్వ తాతలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి అనుబంధ విభాగ క్రిస్టియన్ చైర్మన్ బోనాసి జాన్ బాబు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారంటే నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్ని సమస్యలు

ఉన్నప్పటికీ, రెండు సంవత్సరాలు కరోనా వల్ల ప్రభుత్వం లో ఆర్థిక సమస్యలు తలెత్తిన, అవ్వ తాతల ముఖంలో చిరునవ్వులు చూడాలని పెన్షన్ మూడు వేల రూపాయలు చేస్తూ నేడు ఆ 3వేలు రూపాయలు తీసుకున్న అవ్వ తాతల ముఖములో ఎంతో సంతోషం కనబడు తొందన్నారు. త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం లో శాసనసభ్యులు గా చింతల రామచంద్రా రెడ్డి ని రాజంపేట పార్లమెంట్ సభ్యులు గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయానికి అందరూ సహక రించాలని కోరారు. ఇంకా మీకు మేలు చేసే కార్యక్ర మాలకు అవకాశం కల్పించా లన్నారు. బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ



దేశంలో ఎక్కడా లేని విధంగా 66 లక్షలు మందికి పైగా మూడు వేల రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం జగన్ మెహన్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు. కావున జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అవ్వ తాతలు అండగా నిలిచి ఆ మరో సారి ముఖ్య మంత్రి ని చేసుకోవ డానికి ఆశీర్వ దించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ మండల కన్వీనర్ జెడ్పిటిసి అలీ ఖాన్, ఎంపీపీ అప్పల, సర్పంచ్ జమీర్ అలీ ఖాన్, మండల వైకాపా నాయకులు జయచంద్ర రెడ్డి, సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గుర్రంకొండ మండలం ఎం డి ఓ, తహసిల్దార్ లు పాల్గొన్నారు.

# చేరువులకు వేలం పాట



నెల్లూరు జనవరి 5(తరణం బ్యూరో )సైదాపురం మండలంలో రెండు చెరువులకు వేలం పాటలు నిర్వహించారు.ప్రభుత్వం నిర్దేశించిన మొత్తంతోనే దాదాపుగా చెరువులను దక్కించుకున్నారు.. ఈ వేలం పాటలు సైదాపురంలోని సచివాలయంలో నిర్వహించారు. సైదాపురం, కమ్మవారిపల్లి గ్రామాల్లో ఉన్న చెరువులకు శుక్రవారం అధికారులు వేలం పాటలు నిర్వహించారు.చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు ప్రతీ ఏడాది వేలం పాటలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో భాగంగా సైదాపురంలోని సచివాలయం ఒకటిలో అధికారులు వేలం పాటలు నిర్వహించారు. సైదాపురం చెరువుకు నాలుగు లక్షలు పాట పెట్టగా...మాజీ ఎంపిటిసి సభ్యుడు ఈశ్వరయ్య నాలుగు లక్షలా పదివేలకు వేలంలో పాల్గొని చెరువు దక్కించుకున్నారు. అలాగే కమ్మవారిపల్లి చెరువుకు లక్ష రూపాయలు పాట పెట్టగా..లక్ష పది వేల రూపాయలకు శ్రీనివాసులు ఆ చెరువును దక్కించుకున్నారు. ఈ మేరకు అధికారులు వేలం పాట వివరాలు వెల్లడించారు. ఈ వేలం పాటల్లో ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచి శారద,ఉప సర్పంచి శివకుమార్ యాదవ్, కార్యదర్శులు శశి ఇంద్రాణి, వంశీక్రిష్ణ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్య పరీక్షలు, అవ్వ తాతల పింఛను పంపిణీ..

### సొసైటీ చైర్మన్ శివకుమార్.
### ఎంపీడీవో వెంకటేశ్వర్లు





నెల్లూరు జనవరి 5(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని అనంతమడుగులో ఏర్పాటై ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రోగులను పరీక్షించి మందులు అందజేశారు.అలాగే వృద్ధులకు పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు,సొసైటీ అధ్యక్షుడు శివకుమార్,సర్పంచి కుమార్,డాక్టర్లు శ్రావణి,సురేష్,రాగ శేషు,అదనపు డీ.ఎం.హెచ్.ఓ ఖాదరవలీ,ఎంపిటీసీ సభ్యుడు వెంకటరమణ, సూపర్వైజర్ పద్మ, పీహెచ్ ఎన్ పుష్పమ్మ,యమ్ ఎల్ ఎచ్ పి అనూష, కల్పన, ఏఎన్ యమ్ లు,వైద్య సిబ్బంది, సచివాలయం,వాలంటీర్లు,తదితరులుపాల్గొన్నారు.

# పథకాలు కావాలంటే మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి కావాలి..

### ఎమ్మెల్యే



నెల్లూరు జనవరి 5(తరణం బ్యూరో )సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మించిన వారు దేశంలో ఎవరూ లేరని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు కొనియాడారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేశారు. చిల్లకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పించను కానుక కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పాల్గొని అర్హులైన వారికి పించన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ...సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సీఎం మించిన వారు లేరని,పేదలు మెచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ వైకాపాకు ఓట్లేసి గెలిపించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మన్నెం శ్రీనివాసులు, ఎ.ఎం.సి చైర్ పర్సన్ యమునమ్మ, ఎంపిడివో సూర్య సాయి, నాయకులు చిట్టేటి నారాయణ, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

06.01_Thur-Tharanam 1-8.qxd 1/5/2024 7:34 PM Page 3



# మున్సిపల్ కార్మికులపై కక్ష సాధింపు తగదు.

## కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
## మూడవ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె.
## కాంగ్రెస్, జనసేన, టిడిపి, బియస్పి,సిపిఐ పార్టీల మద్దతు.



మదనపల్లె జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చట్ట బద్ధంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం, పాలకులు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని రాజకీయ పార్టీలు ఖండించాయి. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమ్మె మూడవ రోజుకు చేరుకోగా సీపీఐ, ఏఐటీయూసీ, జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్, బియస్పి పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి, తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్జె వెంకటేష్, రాటకొండ మదుబాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్, బియస్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ లు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం ఇస్తానని చెప్పిన మాట నేటికీ అమలు చేయకుండా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత నాలుగున్నర ఏళ్ళుగా అనేక ధపాపాలుగా ఆందోళనలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో విదిలేని పరిస్థితిలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు, హెల్త్ అలవెన్సులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు యదావిధిగా వర్తింప చేయాలని, మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, మస్తాన్ ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు దేవా, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముభారక్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి నాగరాజు, పృథ్వి రాజ్, వరప్రసాద్, వాసు గోపాల్, ఇంద్రాణి రత్నమ్మ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో షర్మిలచేరడాన్ని స్వాగతిస్తున్నాం

## -కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య.



కడప, చిన్న చౌక్, జనవరి -05-(తరణం విలేఖరి)-వైయస్ఆర్టిపి అధ్యక్షురాలు రాజశేఖరర్ రెడ్డి కుమార్తెఅయిన షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని మనస్పూర్తిగా స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ఒకప్రకటనలో తెలిపారు. షర్మిలరాకతో రెండురాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మరింతబలోపేతం అవుతుందని ఆయన తెలిపారు.షర్మిల కాంగ్రెస్ లో చేరడంవల్ల కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో పూర్వవైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలు ప్రాంతీయపార్టీల పరిపాలన చూసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రత్యేకహోదా, రాయలసీమ స్పెషల్ ప్యాకేజీ కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే వ్యాయామం తప్పనిసరి



(అనకాపల్లి.జనవరి05, తరణం ప్రతినిధి) అనకాపల్లి జిల్లా చోడవరం మండలం చోడవరం భాష్యం స్కూల్ నందు జనవరి 5వ తేదీన నిర్వహించిన వ్యాయామ విద్య కార్యక్రమంలో భాష్యం ప్రిన్సిపాల్ కె.సంతోష్ కుమార్ మాట్లాడుతూ రోజువారి దినచర్యలో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే వ్యాయామం తప్పనిసరి అని చెప్పారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్ విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆరోగ్య మీద ఆహారం మీద వ్యాయామం మీద అవగాహన కల్పించి విద్యార్థులతో తల్లిదండ్రులతో యోగాసనాలు చేయించారు భాష్యం స్కూల్ ప్రధానోపాధ్యాయిని కావ్య పాఠశాల నందు జరుగుతున్న వ్యాయామ విద్య కరిక్కులమ్ గురించి వివరించారు అనంతరం స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారా తల్లిదండ్రులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి

## -పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్.




కడప, చిన్న చౌక్, జనవరి -05-(తరణం విలేఖరి)-జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని, అనేకసార్లు స్వయంగా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి వద్దకు విద్యార్థులను విద్యార్థి సంఘాలు తీసుకువెళ్లినప్పటికి ఆమె వారి సమస్యలను పరిష్కరించలేదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ ఆరోపించారు. గురువారం ఆయన నగరంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ బాలుర కళాశాల వసతిగృహం మరియు బాలాజీ నగర్ లోఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ బాలుర కళాశాల వసతిగృహంకుచెందిన విద్యార్థులతోకలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా కడపనగరంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ బాలుర కళాశాల వసతిగృహంలో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, మెనూప్రకారం భోజనం అందించడంలేదని, వర్కర్లను అదనంగా ఏర్పాటుచేయాలని, వసతిగృహ అధికారినికూడా మార్చాలని విద్యార్థులతో కలిసి ఆందోళన చేసినప్పటికి సమస్యలను పరిష్కరించడంలో డిడి సరస్వతి పూర్తిగా విఫలంచెందారని,స్వయాన ఇన్చార్జివస్తే గృహఅధికారిగా కొనసాగుతున్న బిసి వసతిగృహ అధికారి జయప్రసాద్ రాజు తనకు ఇంచార్జి వసతిఅధికారిగా వద్దని పలుమార్లు రాతపూర్వకంగా ఎవెన్ డ బ్యూఓ,డి.డికి ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నరని, అదే నగరంలో బీసీ సమీకృత వసతిగృహంలో అక్కడ అవసరం లేకపోయినా సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాధికారి వేమయ్య కొనసాగుతున్నాడని తెలిపారు. ఇదే మాదిరిగా కడప నగరంలో కొనసాగుతున్న ఎస్సీ బాలికల వసతి గృహధికారిణి పద్మజ, ఇన్చార్జిగా నందిమండలం, అదనంగా ఖాజీపేటలోకూడా బాలికల వసతిగృహఅధికారిగా ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇలా ఇవ్వడంవల్ల ఎలా విద్యార్థుల పరివేక్షణ జరుగుతుందని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నగర అధ్యక్షుడు గణేష్,పిడియస్ యు నగరనాయకులు బాబు,సింహాద్రి, శ్రీనివాసులు రెడ్డి,హేమసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ పై అవగాహన.




మదనపల్లె జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం కోళ్ల బైలు పంచాయతీ అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ లో ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ ద్వారా ఓటు ఎలా వెయ్యాలో తెలియ జేయడానికి మదనపల్లె నుండి సహదేవ , చంద్ర శేఖర్ , శ్రీనివాసులు, శరత్ కుమార్ రెడ్డి, ఏపీ వార్డు సౌకర్యాల కార్యదర్శి హరి, ఎపి వార్డు ప్రణాళిక కార్యదర్శి సోము లు విచ్చేసి ప్రతి దేశ పౌరుడి యొక్క హక్కు ఓటు అని , దాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలని, ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్ల ద్వారా ఓటు ఎలా వెయ్యాలో చక్కగా వివరించారు. అలాగే ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లను మరియు ఓటు ఎలా లెక్కింపబడుతుందో, ఆ ప్రక్రియను డెమో ద్వారా, 18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరికి తెలియ జేశారు. అనంతరం వెలుగు వృద్ధాశ్రమం లోని వృద్దులకు కూడా డెమో ద్వారా ఓటు హక్కు గురించి అర్థవంతంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి , వెలుగు ప్రిసిపల్ లీనాకుమారి , వెలుగు సిబ్బంది, వృద్దులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముని అక్షింతలు ఘనంగా ఊరేగింపు



(అనకాపల్లి.జనవరి05, తరణం ప్రతినిధి)శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్యలో భవ్యమైన రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య రాముని అక్షింతలు వితరణ కార్యక్రమం శ్రీకారం చుట్టారు. విశ్వవ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 15 వరకు జరిగే శ్రీరామ పూజిత అక్షింతలు వితరణ కార్యక్రమంలో భాగంగా "సమరసతా సేవా ఫౌండేషన్" జిల్లా సభ్యులు కర్రి వాసు మరియు మండల కో కన్వీనర్ కొణతాల వెంకటరావు గార్ల ఆధ్వర్యంలో శుక్రవారం నాగులపల్లి లో అంగరంగ వైభవంగా 150 కళశాలతో నాగులాపల్లి ప్రధాన వీధుల నుండి పాటిమీద రామాలయం వరకూ ఊరేగింపు జరిగింది. ఈ సందర్బంగా ఈ అక్షింతలు పూజామందిరము లో ఉంచుకొని ప్రతిరోజు "శ్రీరామ్ జయరామ్ జయ జయ రామ్" అను మంత్రము పఠిస్తూ పూజించాలని ఈ నెల 22 వ తేదీన జరుగు ప్రాణప్రతిష్ట కార్యక్రమం మీ సమీప రామాలయాలలో జరుగు సామూహిక పూజాకార్యక్రమాలు లో పాల్గొని టివీ లో ప్రత్యక్ష ప్రసారం తిలకించాలని సాయంత్రం ప్రతీ ఒక్కరు పూజా మందిరంలో రెండు,గుమ్మానికి ఇరువైపులా రెండు,తులసి కోట దగ్గర ఒకటి మొత్తం 5 దీపాలు వెలిగించి అనంతరం ఇంటిల్లిపాదీ అక్షింతలు తలపై వేసుకోవాలని ధర్మ రక్షా సమితి సభ్యులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ కశింకోట ఖండ ప్రచారక్ "సమరసతా సేవా ఫౌండేషన్ "యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, సంయోజక్ బి వి రమణ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జనని మానసిక దివ్యాంగుల వసతి గృహంలో ఆహార పంపిణీ




(అనకాపల్లి.జనవరి05, తరణం ప్రతినిధి)స్థానిక రాజమహేంద్రవరం లాల చెరువు హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గల మానసిక దివ్యాంగుల వసతి గృహంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆహారాన్ని పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా సమస్త కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ కోలమూరి పద్మ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆమె పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు వారి యొక్క జన్మదిన వేడుకలు వివాహ వేడుకలును వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాలు దివ్యాంగుల వసతిగృహాలు వంటి వాటిలో జరుపుకుని తద్వారా ఆ ఆశ్రమాలకు సహాయం చేయాలని దాని వలన ఒక్కరోజైనా వారికి ఆహారం లభించే అవకాశం ఉంటుందని ఇటువంటి వారిని స్ఫూర్తిగా చేసుకొని మరింత మంది ముందుకు వచ్చి ఇటువంటి ఆశ్రమాలకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా వసతి గృహ నిర్వాహకులు కె హైమ లీలావతి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మా వసతి గృహంలో ఏర్పాటు చేసి ఇక్కడ నివసిస్తున్నటువంటి దివ్యాంగులకు ఒకపూట ఆకలి తీర్చినందుకుబ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు సహకరించిన వారికి తమ ఆశ్రమం తరఫున కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కె ఎస్ ఎస్ ఎల్ జి పద్మ, కె. కోటిబాబు,కె.ఆనంద పాల్, సంస్థ కార్య దర్శి టీ.జయ శ్రీ,,ఏ ఉదయ్ కిరణ్,సి హెచ్. ప్రదీప్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ -రెండు గుర్రాలు మృతి



ఒంటిమిట్ట జనవరి 5 తరణం విలేఖరి కడప చెన్నై ప్రధాన రహదారిపై ఒంటిమిట్ట మండల పరిధిలోని శివాలయం వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు గుర్రాలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గుర్రాలు అక్కడికక్కడే పడి రోడ్డుపై మృతి చెందాయి. మార్నింగ్ వాకింగ్ వెళ్తున్న పాదాచారులు గమనించి సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు పరిశీలించారు.

# మున్సిపల్ కార్మికులకు ఆర్ టి యు మద్దతు

కడప, చిన్న చౌక్, జనవరి -05-(తరణం విలేఖరి)-మున్సిపల్ కార్మికులుచేస్తున్న సమ్మెకు రాయలసీమ ట్రేడ్ యూనియన్ ప్రత్యక్షమద్దతుగా నిలుస్తుందని, రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి సిద్దిరామయ్య వెల్లడించారు.మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ, ఆర్టీయూ కార్యాలయంనందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని హక్కులకోసం పోరాడుతున్న కార్మికులపై, దమనకాండను ప్రదర్శించటం తగునా అని ఆయన ప్రశ్నించారు.ప్రతిపక్ష పాదయాత్రలో ఉన్నప్పుడు చెప్పినమాటలు అప్పుడే మరిచావా అని ఆయన గుర్తుచేశారు. కార్మికులు పోరాటాల ద్వారా మాత్రమే తమ హక్కులను సాధించుకున్నారని, ఇప్పుడుకూడా అలానే సాధించుకుంటారని, అధికారము, పోలీసులు వారిని ఏమాత్రం నిలువరింప జాలవని, ఇప్పటికే అనేకమంది ముఖ్యమంత్రిలను చూశామని కార్మికులతో పెట్టుకున్న ఏ ముఖ్యమంత్రికూడా తిరిగిఅధికారం చేపట్టలేదన్న సంగతిని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్టియు జిల్లాకార్యదర్శులు, తస్లీమా, లక్ష్మీదేవి, రాయలసీమ భవననిర్మాణ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి మదగలం ప్రసాద్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కాసిం తదితరులు పాల్గొన్నారు.

# అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యం...





రాయచోటి జనవరి05 తరణం ప్రతినిధి గాలివీడులో జరిగిన పెన్షన్ల పెంపు మరియు నూతన పెన్షన్ల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అవ్వా తాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాలివీడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో జరిగిన పెన్షన్ల పెంపు మరియు నూతన పెన్షన్ల పంపిణీ లో ఎంపిపి జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపిపి యదుభూషన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, సర్పంచులు, ఎంపిటిసి లతో కలిసిశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరోకరికి పేన్షన్ ఇచ్చేవారుకాదన్నారు. మహనేత వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరి పేన్షన్లు మంజూరు చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి 250 రూపాయలు పెంచుతూ నేటికి రూ 3 వేలు అందించి మాట నిలబెట్టుకున్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సమయంలో రాష్ట్రంలో 39లక్షల పెన్షన్లకు రూ 400 కోట్లు మాత్రమే అందించేవారని ,సీఎం జగన్ ఇప్పుడు 66.34 లక్షల మందికి పెన్షన్లను ఇస్తున్నారని, నెలకు రూ 1900కోట్లు పెన్షన్లు రూపంలో అందిస్తున్నారన్నారు. ఏడాదికి పెన్షన్ల రూపంలో రూ 23,556 కోట్లను, అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల ద్వారా అందించిన మొత్తం రూ 83,256 కోట్ల రూపాయలన్నారు. గాలివీడు మండలంలో 7500 పెన్షన్లు పంపిణీ అవుచున్నాయని, నెలకు రూ 2.50 కోట్లు, నెలకు రూ 30 కోట్లు మేర పంపిణీ మవుతోందన్నారు.ఈ మాదిరిగా పెన్షన్లు పంపిణీ మన రాష్ట్రంలోనే పంపిణీ అవుచున్నాయని , ఉత్తర ప్రదేశ్ తదితర పెద్ద రాష్ట్రాలలో కూడా పెన్షన్ల కు ఇంత పెద్దమొత్తంలో ఆ ప్రభుత్వాలు డబ్బులను ఖర్చు పెట్టడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, పీజు రీయంబర్స్ మెంట్,ఉచిత విద్యుత్, 108,104 పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.జగన్ పాలనలో సచివాలయం,వాలంటరీ వ్యవస్థలు ,అమ్మఒడి,డ్వాక్రా రుణమాఫీ, చేయూత,రైతు బరోసా తదితర పథకాలును పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. వందలాది రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులును అందించామన్నారు. భూమిలేని పేదలకు పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు.అసైన్ మెంట్ భూములు, ఇనాం భూములు, 2003 కు ముందు డి కె టి పట్టాలు, చుక్కల భూముల సమస్యలను సీఎం జగన్ పరిష్కరిస్తున్నారన్నారు.ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్... ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు .మాట మీద నిలబడే వ్యక్తి జగన్...మాట మీద నిలబడని వ్యక్తి చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోను జగన్ భగవద్గీత, ఖురాన్, బైబిల్ లా భావించి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి, ఇంటింటికీ మ్యానిఫెస్టో ను పంపుతున్నారన్నారు.చంద్రబాబు మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లోనే లేకుండా చేశారన్నారు.అదే జగన్ కు,చంద్రబాబుకున్న తేడా అని అన్నారు.1993బి1994 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు మద్యపాన నిషేధం, 2 రూపాయల కిలో బియ్యం పథకాలు అమలు చేయగా,1995 లో చంద్రబాబు ఆ పథకాలును రద్దు చేసారని ఆయన గుర్తు చేశారు.1998 మహానాడులో ఎన్నో హామీలను గుప్పించి 1999 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చెప్పిన హామీలను నెరవేర్చలేదన్నారు 2013-2014లో చెప్పిన హామీలను చంద్రబాబు అమలు చేయక మాట మీద నిలబడని వ్యక్తిగా చంద్రబాబు పేరొందారన్నారు. అదే వైఎస్ జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నాలుగన్నరేళ్ళ పాలనా కాలంలో 99 శాతం నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందారన్నారు.సంక్షేమ పథకాలతో పేదరికాన్ని తగ్గించిన సీఎం జగన్ సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఉచిత విద్య, వైద్యం, రైతులకు భరోసా, బాలలకు పౌష్టికాహారం, అమ్మ ఒడి, గర్భిణులకు ఇచ్చే ప్రత్యేక ఆహారం, వృద్ధులకు పెన్షన్ తదితర పథకాలతో రాష్ట్రంలో పేదరికం తగ్గిందన్నారు.పేదరికం గతంలో రాష్ట్రంలో 11.82 శాతం ఉండేదని నేడు 4.2 శాతానికి చేరిందన్నారు. అన్ని వర్గాల వారికి, అన్ని వయసుల వారి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలతో పేదరికాన్ని దరిదాపుల్లోకి రానివ్వకుండా సీఎం జగన్ లక్ష్మణ రేఖ గీశారన్నారుధర్మానికి,అధర్మానికి జరుగుతున్న పోరాటంలో ధర్మానికి తోడుగా నిలవాలి... ఇప్పుడు జరగనున్న ఎన్నికలు ధర్మానికి,అధర్మానికి మధ్య జరుగుచున్నాయన్నారు.ధర్మం వైపు సీఎం జగన్ ఉన్నారన్నారు.చంద్రబాబు వైపు అధర్మం, దుష్టచతుష్టమయం ఉన్నారన్నారని, చివరకు ధర్మమే గెలుస్తుందన్నారు.కానుక అందె.. నవ్వులు చిందెవైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ పండుగలా సాగుతోంది.పెరిగిన పెన్షన్ రూ 3 వేలు అందుకుని అవ్వా తాతలు మురిసిపోతున్నారు.అవ్వా తాతల మోములలో సంతోషం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీనివాసులు,మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, సర్పంచులు మిట్టపల్లె లక్ష్మీదేవి, దీప్తి, ఉమాపతి రెడ్డి, కేశవ రెడ్డి, ఉమా ప్రభాకర్,జానకి రామంజులు రెడ్డి, బాబాపకృద్దీన్, దేరంగుల నారాయణ,క్రిష్టా రెడ్డి,మల్లికార్జున నాయుడు, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, గద్దం చంద్ర ప్రకాష్ రెడ్డి,చిన్న రెడ్డి, అరుణ, పేరం అన్న పూర్ణమ్మ,మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి,మండల జె సి ఎస్ కన్వీనర్ నల్లబత్తుని వెంకట రెడ్డి,సచివాలయ కన్వీనర్ లు వేంకటాద్రి, పూలికుంట హరినాధ రెడ్డి, రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ వల్లేపు నగేష్,వాటర్ షెడ్ చైర్మన్ లు బండి బసి రెడ్డి, నల్లాబత్తుని రమణా రెడ్డి,వైసీపీ నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి, దాసరి మధుసూదన్ రెడ్డి,శివగంగి రెడ్డి, ఆంజనేయరెడ్డి, మోడెం వెంకటేష్, రమణ, వేంకటాద్రి,వెంకట నారాయణ రెడ్డి, బట్టి రమణ, కోఆప్షన్ బాబా ఫక్రుద్దీన్, నాగభూషణ నాయుడు, సచివాలయ కన్వీనర్ నిజామోద్దీన్, వెంకట నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా,మధుసూదన్ రెడ్డి,పరశురాం గేట్ నాయుడు, శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన 33,వ కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మీ



(విశాఖపట్నం.జనవరి05, తరణం ప్రతినిధి)మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం విశాఖపట్నం 33,వ వార్డ్ లో పర్యటించారు,ఈ సందర్భంగా జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్,33 వ వార్డు జనసేన కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మీ గోపి కృష్ణ(జి కె) మర్యాదపూర్వకంగా కలిసారు, తదనంతరం ఇటీవల చంద్రబాబు కు బెయిల్ రాక ఆందోళనతో జగరాపు చిన్నారావు గుండెపోటుతో మృతి చెందిన కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ పరామర్శించారు.

# జయహో బీసీ సదస్సు సూపర్ సక్సెస్.

### టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్.



మదనపల్లె జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగిన జయహో బీసీ సదస్సు సూపర్ సక్సెస్ అయినట్లు టిడిపి రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ వచ్చే శాసనసభ ఎన్నికలకు బీసీలు ఎలా సిద్ధం కావాలనే అంశాలను ఈ సదస్సులో టిడిపి ముఖ్యనేతలు క్లుప్తంగా వివరించారన్నారు. ముఖ్యంగా ఈ నాలుగన్నరేళ్ల కాలంలో బీసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీలపై దాడులు,దౌర్జన్యాలు జరిగాయని ఆరోపించారు. బీసీలను నయవంచన చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. పేరుకు మాత్రం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, చైర్మన్లు డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకపోవడం సిగ్గు చేటన్నారు. చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే వాటిని పక్కన పెట్టేసి అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అధినేత సూచించారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టంతోపాటు, అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు, పనిముట్లను అందజేయడం జరుగుతుందన్నారు. జయహో బీసీ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చి జయప్రదం చేసిన గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర బీసీ కమిటీల నాయకులు,పార్టీ ముఖ్య నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట. జనవరి. 5 (తరణం ప్రతినిధి) ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని , రాష్ట్రం ఆర్థిక బీభత్సం ,మౌలిక సదుపాయాల కల్పనలో అధమం, పంచాయితీల హక్కుల హననం, రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు లేవనీ, యువతకు ఉపాధి లేదనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్, అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగు%శీ%ట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం రాజంపేటబిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భౌ గోళికంగా పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూలం కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరు ప్రతికూలం కారణంగా జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పాలన, నిర్ణయాలు, తీరు కారణంగా రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాలేదని అన్నారు. యువతకు ఉపాధి లేకుండా పోయిందనీ, ఎస్సీ ,ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లింపు కారణంగా ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయినారన్నారు. మీ బడ్జెట్ లో ఏమో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 1, 02,700 కోట్ల కేటాయించి అందులో 60 వేల కోట్లు పైగా కోత విధించారనీ, అలాగే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు బడ్జెట్లో 35 వేల కోట్ల రూపాయల కేటాయించి అందులో 18 వేల కోట్ల రూపాయల పైగా కోత విధించారన్నారు. మొత్తం బడ్జెట్ కేటాయింపులు 1.62 లక్షల కోట్లలో 84 వేల కోట్ల రూపాయల కోతలు విధించిన ఘనత ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందనీ, వీరికి బీసీ ఎస్టీ ఎస్టీ ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి బయట పడిందన్నారు. రాష్ట్రంలో చూస్తే ఆర్థిక బీభత్సం అదుపు పొదుపు లేకుండా ఉందని, మొత్తం రాష్ట్రంలో అధికారిక అనధికారిక మరియు పెండింగ్ బిల్లులు కలుపుకొని రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పులు వైపు చేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారన్నారు. పాలన వైఫల్యం వల్ల రాష్ట్రంలో ప్రతి పౌరుని పైన సగటున రెండు లక్షల 50 వేల రూపాయలు అప్పు భారం పడిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారులను కేంద్రం అద్భుతంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి మరియు పంచాయతీల రహదారుల మొత్తం గుంతల మయం నిర్వహణ లోపం వల్ల గ్రామీణ ప్రాంతంలో మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో పట్టణ రహదారుల్లో ప్రయాణం ప్రజలకు ప్రాణ సంఘటనగా మారిందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రహదారుల మరమ్మతుకు సమీక్షలతోనే కాలం వెళ్లబుచ్చారనీ, కానీ కార్యక్షేత్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు రాష్ట్రంలో రహదారులు గుంతల మయం అయి ఉందన్నారు. పంచాయతీల హక్కుల హననం చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లుతుందన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని ,వీటి పరిపుష్టికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నేరుగా పంచాయతీలకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. రాబోవు మూడు నెలల్లో ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనతల సురేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ ,రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ గద్దం చంగల్ రాజు, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పని తీరుపై సమీక్ష



కమలాపురం, జనవరి 5(తరణం విలేకరి)కమలాపురం పట్టణంలో నూతనంగా నిర్మించిన 30పడకల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఈ మధ్యకాలంలో పలు విమర్శలు వస్తున్న తరుణంలో రాష్ట్రహార్టీ కల్చర్ ప్రభుత్వ సలహాదారు సంబ టూరు ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్.సి.పుల్లారెడ్డిలు ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భముగా సంబటూరు ప్రసాద్ రెడ్డి ప్రభుత్వ వైద్యులను సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా, స్వయానా జగన్ మోహన్ రెడ్డి మేనమామ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి నియోజక వర్గ కేంద్రంలో పాత ఆసుపత్రి స్థానంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగిందని, అలాంటిది ఇక్కడ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని,ఇక్కడికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రైతులు,రోగులు,ముఖ్యంగా వృద్దులు సరైన వైద్యం అందక వెనుతిరిగి వెళ్ళే పరిస్థితి ఉందని అలా వెళ్లకూడదని,ఈ మొదటి సమావేశం సందర్భముగా సూచించారు.గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవాలని,లేని యెడల ఈవిషయం పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర హార్టీ కల్చర్ ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ఎన్.సి.పుల్లారెడ్డి లు ప్రభుత్వ వైద్యులుడా.వేంకటసునీల్ కుమార్, డా.శిరీష (గైనకాలజిస్ట్),డా.శిల్ప (ఎ.ఎన్. ఈ), డా.హతియా ఖానం (జెనరల్),డా.పవన్ కుమార్(పి.ఈ.ఎ), డా.తేజస్వి సింధియా (జి.ఎం),మెడికల్ ఆఫీసర్ డా.రామ్ గోపాల్(ఎన్.బి.ఎస్. యు) డా.కవిత (డి.ఎ.ఎస్) స్టాఫ్ నర్స్ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు

(అనకాపల్లి.జనవరి05, తరణం ప్రతినిధి)స్థానిక పట్టణంలో గల సి.ఐ.టి.యు భవనంలో విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొరుపురోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి,ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అనకాపల్లి అడిషనల్ పి.డి డ్వామా ఎం.రోజా రాణి మాట్లాడుతూ.. లోపం ఉన్నదని ఎవరు బాధపడవద్దని,ఆ వ్యక్తి తప్పనిసరిగా ఏదో ఒక విషయంలో విజయం సాధిస్తారని,మానసిక శక్తిని మించింది మరొకటి లేదని,అదే మానసిక ధైర్యంతో ఎంతోమంది విజువల్లి చాలెంజ్డ్ పీపుల్ దేశంలోనూ.. ప్రపంచంలోనూ ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని,స్ఫూర్తిని నింపుతూ మాట్లాడారు. అనంతరం విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొరుప్రోలు వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. ఇదే రోజు జనవరి 4వ తేదీన వైజాగ్ కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ కేత.ఆనంధ్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమానికి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని. కేత.ఆనంధ్ కు విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపునుంచి సత్కారం కూడా చేయడం జరిగిందని,లూయిస్ బ్రెయిలీ 1809 సం.జనవరి 4 న పారిస్ దగ్గరలోని "క్రూవే" గ్రామంలో జన్మించారని.అతని తల్లిదండ్రులు మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీ.బాల్యంలో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి తన 4వ ఏట పూర్తిగా అందుడయ్యాడని. పారిస్లో 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలకు బ్రెయిల్ చదువు కోవడానికి వెళ్లి బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థ్యాలు గల వ్యక్తిగా రాణించి,అప్పటికి అమలులో ఉన్న "లైన్ టైపు" పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసరుగా నియమించబడ్డారని.1821 లో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి,తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని తయారు చేసారని.దీని గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను,సంగీత చిహ్నాలను రూపొందించారని అన్నారు.విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.పోతురాజు సంస్థ ప్రగతిని నివేదించారని.వక్తలందరూ సర్ లూయిస్ బ్రెయిలీ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారని.. సంస్థ కోశాధికారి కె.వి రమణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసిందని.ఈ కార్యక్రమంలో 150 మంది అందులు పాల్గొన్నారని అన్నారు.

06.01_Thur-Tharanam 1-8.qxd 1/5/2024 7:34 PM Page 5



# స్టే ఆర్డర్ తో వాయిదా పడిన మున్సిపల్ అవిశ్వాస భల నిరూపణ



ఖానాపూర్ జనవరి 5(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లాఖానాపూర్ మున్సిపలిటిలో చెర్మెన్,వైస్ చెర్మెన్ పై అవిశ్వాస భల నిరూపణ శుక్రవారము ఉండగాచేర్మెన్ అంకం రాజేందర్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ కోర్టు నుండి స్టే తేవడంతో భల నిరూపణ నిలిచిపోయింది గత నెల డిసెంబర్ 14న ఆర్డీవో రత్న కళ్యాణి ఖానాపూర్ మున్సిపల్ పై పెట్టిన అవిశ్వాసాన్ని విచారించి జనవరి 5కు బలనిరూపణకు అవకాశం ఇచ్చింది దీంతో సదరు 9 మంది కౌన్సిలర్లు క్యాంపులకు వెళ్లి అవిశ్వాసం నెగ్గేందుకు శతవిధాల ప్రయత్నం చేశారు అయితే దీన్ని వీగిపోయేందుకు చైర్మన్ అంకం రాజేందర్ సైతం నానా విధాల ప్రయత్నాలు చేయగా కోర్టు స్టే ద్వారా అది సాధ్యమైంది దీంతో శుక్రవారం సమావేశపరిచిన ఆర్డీఓ రత్న కళ్యాణి తొమ్మిది మంది మున్సిపల్ సభ్యులకు కోర్టు స్టే ఉన్నందున వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు దీంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగిన సమస్య సమస్య పోయింది పార్టీలకతంగా పెట్టిన అవిశ్వాసంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యులు ఉండడం , వాళ్లకి పార్టీ తరఫున వ్యతిరేకంగా ప్రవర్తించొద్దని పత్రికాముఖంగా ప్రకటించడం గమనార్హం ఏది ఏమైనా ఉత్కంఠకు గురిచేసిన ఖానాపూర్ పట్టణ మొట్టమొదటి మున్సిపాలిటీ కోర్టు స్టే తో వాయిదా పడడంతో పలువురు ఊపిరిపీల్చుకున్నారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఏంలాంటి అల్లర్లు జరగకుండా ఖానాపూర్ ఎస్సై లింబాద్రి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి సాఫీగా జరిగేందుకు కృషి చేశారు

# ముత్తూట్ బ్రాంచ్ ను ప్రారంభించిన..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో ముత్తూట్ ఫిన్ కార్ప్ ఆధ్వర్యంలో నూతన బ్రాంచ్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, శేఖర్, రామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, రీజినల్ మేనేజర్ రాజ్ కుమార్, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ మున్సిపల్ సాదారణ పద్దులను కమీషనర్ తో కలిసి ఆమోదం తెలిపిన చైర్మన్, సభ్యులు



పఠాన్ చేరు, జనవరి 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ పురపాలక సంఘు కార్యాలయంలో తుమ్మల పాండురంగా రెడ్డి మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఏ.జ్యోతి రెడ్డి ఏర్పాటు చేసిన సాదారణ సమావేశంలో వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొని ఈ క్రింది ఎజెండాలో పొందుపరిచిన అంశములు అన్నింటిని తీర్మానించి ఆమోదం చడమైనది. వివిధ అభివృద్ధి పనులకు గాను మున్సిపల్ సాధారణ నిధులనుండి 02 కోట్ల 98 లక్షల రూపాయలను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, సానిటేషన్, మేయింట నెన్సు ఆఫ్ వర్క్, హరిత హారం ప్రతిపాదనలతో పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదం పొందింది. కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో ఉన్నటువంటి రోడ్లు, యు జీడీ, నీటి సరఫరా పైప్ లైన్ కి సంబంధించిన పనులను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చి చర్చించారు, వెంటనే పనులను వేగవంతం చేసి పూర్తి చేయవలసిందిగా, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా సంబంధిత అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళవలసిన బాధ్యత తనతో పాటుగా కౌన్సిల్ సభ్యులు అందరికీ ఉన్నందున తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించుటకు కృషిచేయవలసిందిగా చైర్మన్ కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ మోహన్, మున్సిపల్ ఏఈ ప్రవీణ్ ఆర్ ఒఈ వెంకటరామయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్ అధికారి శంకర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించి న కొత్త ఎస్పీ జి జానకి షర్మిల కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు



నిర్మల్ జనవరి 5(తరణం బ్యూరో) కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నిర్మల్ జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్ సుమర్యాద మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు పాత ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఎస్పీ జానకి నిసాదరంగా ఆహ్వానించారు శాంతి పద్ధతుల పరిరక్షణలో సక్సెస్ కావాలని బదిలీపై వెళ్లిన ఎస్పి ప్రవీణ్ కుమార్ అన్నారు జిల్లా ప్రజలు సహకరించి శాంతియుత మార్గానికి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ జానకి కోరారు

# శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం

### టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ చేతుల మీదుగా అందజేత



శేరిలింగంపల్లి, జనవరి 05 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తోటి జర్నలిస్టుల సంక్షేమంలో, జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవడంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని మరోసారి చాటిచెప్పింది. గతకొన్ని నెలల క్రితం ఔటర్ రింగ్ రోడ్డు మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ప్రస్థానం రిపోర్టర్ బి.శ్రీనివాస్ మృతి చెందాడు. దీంతో చనిపోయిన శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకునేందుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ముందుకు వచ్చింది. టియుడబ్ల్యూజె రాష్ట్ర, జిల్లా నాయకుల సహకారంతో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదు లక్షల ను సేకరించింది. ఈ మేరకు శుక్రవారం పాపిరెడ్డి నగర్ కాలనీలోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర నాయకులు ఫైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ ల చేతుల మీదుగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ..తమతో పాటు పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు, వారి కుటుంబాలు ఆపదలో ఉంటే ఆదుకునేందుకు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని మరోసారి నిరూపించారని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడంలో, అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుల ను ఆదుకోవడంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఇప్పటికే శ్రీనివాస్ కుటుంబానికి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సైతం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, ప్రభుత్వ పెన్షన్ సదుపాయాన్నీ సైతం కల్పించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇతర సంక్షేమ పథకాలను శ్రీనివాస్ కుటుంబానికి అందజేసేందుకు టియుడబ్ల్యూజే కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్ కుమార్ లతోపాటు ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# రిషిత్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, జనవరి 05 (తరణం ప్రతినిధి):ఉప్పల్ ప్రశాంత్ యాదవ్ దంపతుల కుమారుడు రిషిత్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవి రిషిత్ యాదవ్ ను ఆశీర్వదించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బందులుమిత్రులు, తదితరులు ఆశీర్వదించారు.

# అవ్వా, తాతలకు పింఛన్ సంక్రాంతికి జగనన్న కానుక

**- సంక్షేమంతో పాటు అభివృద్ధి**

**- ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి**





బ్రహ్మంగారి మఠం, జనవరి 05(తరణం విలేఖరి) : న్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చిన ముఖ్యమంత్రి దేశంలో మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం సోమిరెడ్డి పల్లె పంచాయతీలో నూతనంగా పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంకు ముఖ్యఅధితిగా పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేసారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ బాత్యతలు తీసుకున్న తరువాత కరోనా రెండు ఏళ్లు వచ్చి ఆర్థిక ఇబ్బందులు కల్గినా సంక్షేమం ఇవ్వడం ఆగలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రతి ఏడు పింఛన్లు పెంచుకుంటూ రూ. 3 వేలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవక్కటీ నెరవేర్చకపోవడంతో ప్రజలు తిరస్కరించారు. మన ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో ప్రజల వద్దకు వెల్లి సంక్షేమం, అభివృద్ధిని చూసి మరొక సారి అవకాశం ఇవ్వండి అని అడుగుతున్నాము. ఇలా ప్రజల వద్దకు వెల్లి అడిగే స్థాయి చంద్రబాబుకు లేదన్నారు. బి.మఠం మండలంలో సంక్షేమం అభివృద్ధికి రూ. 253 కోట్లు ఖర్చుచేయడం జరిగిందన్నారు. ప్రతి నిరుపేదకు ప్రభుత్వం సంక్షేమంపేరుతో నిధులు వారి బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. మరమత్తుల అనంతరం తిరిగి తహసీల్దార్ కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఆర్డీఓలుబ్రహ్మంగారి మఠంలో తహసీల్దార్ కార్యాలయం మరమత్తులు పూర్తి చేసి శుక్రవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా తిరిగి ప్రారంభంచేయించారు. గతంలో నూతన ఎంఆర్ కార్యాలయంను కూడా అప్పుడు .. ఎమ్మెల్యే ఉన్న రఘురామిరెడ్డి, తిరిగి ఆదే కార్యాలయంను ప్రారంభించడంతో ఆయన సంతోషం వ్యక్త పరచుకున్నారు. ఈకార్యక్రమంలో బద్వేల్ ఆర్డీఓ ఆకుల వెంకటరమణ, మైదుకూరు నియోజకవర్గం సమన్వయకర్త శేట్టిపల్లె నాగిరెడ్డి, తహసీల్దార్ సువర్ణాదేవి, ఎంపీడీవో వెంగమునిరెడ్డి, డీటీ జాన్స్, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, జెడ్పీటీసీ రామగోవింద రెడ్డి, సర్పంచ్ రామయ్య, ఎంపిటీసీలు మనోహరాచారి, ఎల్లటూరి ఈశ్వర్రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, విఈర్లు, విఆర్ప్వలు, తదితరులుపాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



పఠాన్ చేరు, జనవరి 05 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 18,19,24 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు యూసుఫ్, 19వ వార్డ్ కౌన్సిలర్ సదువు మల్లేష్, 24వ వార్డ్ కౌన్సిలర్ పద్మావతి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, దాస్ యాదవ్, కొల్లూరు యాదగిరి, జనార్ధన్ రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డి, లక్ష్మీకాంత్, శ్రీనివాస, కృష్ణవేణి, పాండురంగ రావు, ప్రసాద్ రావు, గోపి, చిత్తారెడ్డి, గోపాల్, లక్ష్మారెడ్డి, కళ్యాణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# లెసన్ ప్లాన్ నమోదు తప్పనిసరి



ఒంటిమిట్ట జనవరి 5 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను ఒంటిమిట్ట మండలం అదనపు మండల విద్యాశాఖ అధికారి డి ప్రభాకర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన పాఠశాలలో రికార్డులను పరిశీలన చేశారు. మధ్యాహ్న భోజన పథకము మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారో లేదో అన్న విషయాన్ని పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా లెస్సన్ ప్లాన్ నమోదు చేయాలని, విద్యార్థుల వరకు పుస్తకాలను దిద్దాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాడు నేడు జరుగుతున్న పాఠశాల పరిసరాల వద్ద విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయాలు సమయపాలన పాటిస్తూ పాఠశాల పరిసరాలు మరియు మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుని పైన ఉందని అన్నారు. విద్యార్థుల చతుర్విధ ప్రకటనలను పరిశీలించారు. విద్యార్థుల చేత ఆంగ్ల మరియు తెలుగు పాఠాలను చదివించారు. అర్థం కానీ విషయాలను ఉపాధ్యాయులను పదేపదే అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకొని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠలను ఇంటి వద్ద కూడా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వము అందజేసిన జగనన్న విద్యా కానుకలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు సమరూప దుస్తులను ధరించాలని, ప్రతిరోజు పాఠశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వం విద్యాపరంగా చేపడుతున్న నూతన కార్యక్రమాలను పాఠశాలలో అమలుపరచలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, హరినాథ్ రెడ్డి, సిఆర్పి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉంటే చాలు ఇంటి ముంగిటకే పింఛన్




రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు జనవరి 5(తరణం బ్యూరో )అర్హత ఉంటే చాలు ఇంటి ముంగిటకే పింఛన్ అందించేలా పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటాచలం ఎంపీడీవో కార్యాలయంలో వెంకటాచలం మండలానికి సంబంధించి నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. భారత దేశంలో పింఛన్ల పంపిణీలో ఏ రాష్ట్రాలు కూడా మన దరిదాపుల్లో లేవని చెప్పారు. అర్హులైన ప్రతిఒక్కరికి ఎవరి ప్రమేయం లేకుండా, సచివాలయాల ద్వారా పారదర్శకంగా ఏడాదికి రెండుసార్లు నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల పింఛన్లకు రూ 3 వేల నుంచి రూ పదివేల వరకు అందిస్తూ, ప్రతినెలా రాష్ట్ర వ్యాప్తంగా 66,08,225 మంది లబ్ధిదారులకు రూ 1959.38 కోట్లు పింఛన్లకు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ. 95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. ఒక సర్వేపల్లి లోనే 40,732 మంది లబ్ధిదారులకు 12.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా, ఆత్మగౌరవం కల్పిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పింఛన్లను, రూ. 3 వేలు పెరిగిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత, తాసిల్దారు నరేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర సందర్భంగా వైయస్సార్ పెన్షన్ పండుగ .

## ఎమ్మెల్యే. పి రవీంద్రనాథరెడ్డి




కమలాపురం, జనవరి 5(తరణం విలేకరి)కమలాపురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నూతన వైయస్సార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి.యువ నాయకులు నరేన్ రామాంజుల రెడ్డి. పాల్గొన్నారునూతన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి యువ నాయకులు నరేన్ రామాంజుల రెడ్డి. అందజేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూలి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర సందర్భంగా తాను చూసి ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించి ఎలాంటి రికమండేషన్లు తావు లేకుండాప్రజలందరూ సమానమే అని ఎలాంటి తారతమ్యాలు లేవని, అర్హత ఆధారంగా కుల, వర్గ వ్యత్యాసాలు లేకుండా అందరికీ అందజేయాలనే ఉద్దేశంతోటి ప్రజల ముంగిటికే ప్రభుత్వం తేవాలన్న ఆలోచనతో గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి, ప్రజల ముంగిటికీ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటరీల ద్వారా ప్రజల వాళ్ళ కావాల్సినటువంటి అనేక సదుపాయాలను, ఎలాంటి సిఫారసులు లేకుండా సచివాలయంలో నమోదు చేసుకున్న వెంటనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలాగా ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి చేసిన మన సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో పింఛన్ పొందాలంటే ఎంత కష్టంగా ఉండేదో మీకు అందరికీ తెలుసు అని చంద్రబాబు నాయుడు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి వాళ్ళ సంతకం ఉంటేనే పథకాలు అందేలాగా చేశారని చేశారని, ఆ లా కాకుండా ఎవరి సిఫార్సు అక్కర్లేకుండా మన ప్రభుత్వం పథకాలు అందించిందన్నారు. చంద్రబాబు నాయుడు అన్న టైంలో కరువు తప్ప ఏమీ లేదని, అన్నారు. జగనన్న ప్రభుత్వంలో వర్షాలు సక్రమంగా పడి అన్ని పనులు సమృద్ధిగా పండిన ఆయన అన్నారుదేశంలో మొట్టమొదటిగా మూడువేల రూపాయల పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే. పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతమిస్తున్న ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. సంక్షేమ పాలనలో నూతన ఒరవడిని సృష్టించాడు వైయస్ జగన్. అని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి. అన్నారు అనంతరము పీకే దీన్నే జడ్పిటిసియువతేజం నరేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడి మొహంలో సంతోషం చూడాలన్నదే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం. ,ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయ్యాక పేదవాడి ముఖంలో కల వచ్చింది. ప్రతి ఒక్కరు కూడా అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.సియం జగన్ చెప్పిన మాట నిలబెట్టుకుంటూ అవ్వ తాతలకు 3000 రూపాయలు పెన్షన్ పెంచాడు. జగన్ మోహన్ రెడ్డి బలం ప్రజలు.ప్రజల బలం జగన్ మోహన్ రెడ్డి. అన్నారు. ఆయన ఎప్పుడూ కూడా ప్రజల బలం, దేవుడు దయ ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి అధికారంలో ఉంటుందని అనేవారు. అని అన్నారుప్రజల నమ్మకం జగన్.జగన్ నమ్మకం రాష్ట్ర ప్రజలు అన్న యువతేజం నరేన్ రామాంజుల రెడ్డి. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, ఉత్తమా రెడ్డి, జెడ్పిటిసి, సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్.సి.పుల్లారెడ్డి, హార్టికల్చర్ ప్రభుత్వ సలహా గారు ఎస్ ప్రసాద్ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఆర్ సుబ్బారెడ్డి, ఎంపీపీ గండి భారతి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం మెగాడీఎస్సీ విడుదలచేయాలని విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్



కడప, చిన్న చౌక్, జనవరి-05-(తరణం విలేఖరి)-రాష్ట్ర ప్రభుత్వం మెగాడిఎస్సీ విడుదలచేయాలని విద్యార్థి, యువజనసంఘం నాయకులు డిమాండ్ చేశారు.నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిప్రతిపక్షంలో వున్నప్పుడు చేసిన పాదయాత్రలో అధికారంలోకివస్తే ప్రతిసంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్,ఏటా డిఎస్సీ నిర్వహిస్తానని నిరుద్యోగ యువతకు హామీఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చినతర్వాత నాలుగు సంవత్సరాల 8 నెలలు అవుతున్నప్పటికి ఒక్క డిఎస్సీకూడా విడుదల చేయలేదని, అంటే రాష్ట్రప్రభుత్వానికి నిరుద్యోగులపట్ల ఎంత చిత్తశుద్ధిఉందో అర్థంఅవుతున్నదని వారు అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలోని యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలులేక ఇతర ప్రాంతాలకు,రాష్ట్రాలకు,గల్ఫ్ లాంటి దేశాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్రంలో 25,000 పోస్టులలో డిఎస్సీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో నియంతలగా వ్యవహరించిన ప్రభుత్వాన్ని నిరుద్యోగులు సాగనంపారని గుర్తుచేశారు. అదేతరహాలో ఇక్కడకూడా ఎన్నికలు రాబోతున్నాయని, ఇక్కడ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుంటే ఇక్కడకూడా అదేపరిస్థితి నెలకొంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్రఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,డివైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి వీరనాల శివకుమార్, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్,సునీల్ కుమార్ లు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకుడు కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధిపై బత్యాల సవాల్



రాజంపేట.జనవరి.5 (తరణం ప్రతినిడి)రాజంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి చేసిన అభివృద్ధిపై ఎప్పుడైనా ఓపెన్ డిబేట్ కు సిద్ధమని మేడా మల్లిఖార్జున రెడ్డికి టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి బత్యాల చెంగల రాయుడు సవాల్ విసిరారు. గురువారం మేడా మల్లిఖార్జున రెడ్డి బత్యాలపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ బత్యాల చెంగలరాయుడు శుక్రవారం తన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడా మల్లికార్జున రెడ్డి వ్యక్తిగతంగా సౌమ్యుడని, అందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. తాను మేడాను వ్యక్తిగతంగా విమర్శించలేదని, తమ అధినేత ఇష్టానుసారంతో టీడీపీలోకి వస్తే ఆహ్వానిస్తామని చెప్పినట్లు వివరించారు. తనను వలస పక్షి అని సంబోధించడం సభ్యత కాదని, తాను రాజంపేటలో ఇల్లు కొనుగోలు చేసి కాపురం ఉంటున్నానని గుర్తు చేశారు. మరి రాజంపేట ఎమ్మెల్యేగా గెలిచిన మేడా మల్లిఖార్జున రెడ్డి తిరుపతిలో ఉంటూ రాజంపేటకు వలస పక్షిలా వచ్చి వెళుతూ తమలాంటి వారిని విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. రాజంపేటను కాదని రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించినప్పుడు మేడా తన పదవికి రాజీనామా చేసి ఉంటే చరిత్రలో హీరోగా నిలిచి పోయేవాడని అన్నారు. మేడా వలన తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఎప్పటి లోపల పూర్తి చేస్తావని, చేతగానితనం వల్ల మదనపల్లి కు తరలి వెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు ఎప్పుడు తీసుకొస్తావని, పింఛా డ్యామ్ ఎప్పటి లోపల పూర్తి చేస్తావని పాత్రికేయుల సమావేశంలో మేడా పై ఫైర్ అయ్యారు. వ్యక్తిగత విమర్శలకు తాను దూరమని, ఈ నాలుగున్నరేళ్లలో రాజంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై డిబేట్ పెట్టుకుంటే సాక్షాలతో సహా నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత లిబయటకు తీసేందుకే కడప బాలోత్సవం

## జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి.




కడప జనవరి 5 (తరణం విలేకరి)శుక్రవారంకడప నగరంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మరియాపురం నందు కడప బాలోత్సవం ప్రథమ పిల్లల పండగ కార్యక్రమాన్ని బాలోస్తవం కమిటీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిపారు కమిటీ అధ్యక్షులు జి. గోపాల్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పరిశ్రమల శాఖ మరియు ఉపాధ్యక్షులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ రాహుల్ మరియు కార్యదర్శి బి లక్ష్మీ రాజా ఉపాధ్యాయ నాయకులు వారి ఆధ్వర్యంలో మొదటి రోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నిమిడీ కృత సామర్థ్యాలను వెలికి తీయడానికి కడప బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా 43 రకాల యాక్టివిటీస్ తోటి అకాడమిక్ మరియు నాన్ అకాడెమీక్ ముఖ్యంగా జానపద నృత్యం ఏకపాత్రాభినయం లఘు నాటిక శాస్త్రీయ నృత్యం దేశభక్తి గీతాలాపన మరియు వ్యాసరచన పోటీలు లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసము మరియు కాంపిటీటివ్ స్పిరిట్ను కలిగించే రీతిలో ఈ కార్యక్రమానికి నాంది బలికామన్నారు అదేవిధంగా కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ కడప బాలోత్సవం వేదికగా విద్యార్థులకు నైతిక విలువలు మరియు క్రమశిక్షణ పెంచే దిశగా సమాజంలో ఉన్నత స్థానం కోసం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా బాలోత్సవం కార్యక్రమాన్ని రూపొందించామని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సూచించారు అదేవిధంగా ఉపాధ్యాయులు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు గొప్ప స్థానంలో చేరుకోవడానికి మార్కులే ప్రామాణికం కాదు కృషి పట్టుదల తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు ఆసక్తి ఉన్న కోర్సులు ఎంపిక చేసుకొని ఉన్నత స్థానం కోసం ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు.జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం జ్ఞానంతో పాటు లోకజ్ఞానం మరియు భక్తి భావాలు మిన్నగా ఉన్నప్పుడే నేటి విద్యార్థులు రేపటి భావితర పౌరులుగా మరియు సమాజ నిర్దేశకులుగా ఉన్నత స్థానంలో స్థిరపడతారని ఆయన తెలిపారు అదే విధంగా విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు పాటలు మాటలలో మంచి నైపుణ్యం పొందాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ఉన్నత స్థానం కోసం ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అందుకు ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులు ఉద్దేశించి తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి వై రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో బాల బాలికల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు అదేవిధంగా విద్యార్థులకు తో పాటు మిగతా కో కర్యులర్ యాక్టివిటీస్

ఉండాలన్నారు.ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితర పౌరులు మరియు బాల బాలికలు చదువు పైన ఆసక్తి చూపాలని ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని ఉన్నత లక్ష్యం తోటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు కడప బాలోత్సవం కార్యక్రమాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు బాల ఎల్లారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ విద్యాశాఖ అధికారి నాగ మునిరెడ్డి ఉపాధ్యాయు

# అంగనంపూడి బాబా మందిరం ని సందర్శించిన అసిస్టెంట్ పోలీస్ కమిషనర్



కడప జనవరి 5 (తరణం విలేకరి) అంగనంపూడి శిరిడి సాయిబాబా మందిరాన్ని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మరియు గురుపూర్ణిమ విరాళ దాత చుక్క శ్రీనివాసరావు మందిరం దర్శించుకున్నారు.బాబా వారి ఆలయ పునర్ నిర్మాణ పనుల గురుంచి అధ్యక్షుడు కొయ్య వెంకట రమణా రెడ్డి, కార్యదర్శి ధర్మాల వ్యాసశర్మ ఏసీపీ గారికి వివరించారు.భవిష్యత్ లో తనవంతు ఎంతవరకు సహకారంఅందించగలనో అంతవరకు అందిస్తానని,బాబా మందిరం కు వచ్చి బాబా ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.కార్యక్రమంలో కొయ్య వెంకట రమణారెడ్డి, ధర్మాల వ్యాసశర్మ, పురోహితులు టి భానుచందర్, టోపి రాజు పాల్గొన్నారు.

# డా ముస్తక్ అహమ్మద్ మృతిపట్ల ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సంతాపం



రాయచోటి జనవరి05 తరణం ప్రతినిధి దేవపట్ల మెడికల్ ఆఫీసర్ డా ముస్తక్ అహమ్మద్ గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. రాయచోటు పట్టణంలోని బంగ్లా వద్ద ఉన్న మదరసా లో ఉంచిన డా ముస్తక్ అహమ్మద్ భౌతిక కాయాన్ని శుక్రవారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి, వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. వైద్యునిగా పేద ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకుందాం.

## రాష్ట్ర సి.ఈ.ఓ





రాయచోటి జనవరి05 తరణం ప్రతినిధి .జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు సద్వినియోగం చేసుకుందామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్ వై. ఎస్. అర్. ఆరోగ్యశ్రీ కార్యనిర్వహన అధికారి (సి.ఈ.ఓ) శ్రీ డి.కే. బాలజి ఐ. ఏ. ఎస్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం అమలు పరిశీలన లో భాగంగా అన్నమయ్య జిల్లా లోని మెడికుర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో కలికిరి 1 సచివాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సి.ఈ.ఓ క్యాంప్ నిర్వహణ ఎలా చేస్తున్నారు,రిజిస్ట్రేషన్ కౌంటర్ ను సందర్శించి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తున్నారు,కేస్ షీట్ డౌన్లోడ్ ఎలా జరుగుతున్నది,స్పెషలిస్ట్ డాక్టర్స్ ఎవరెవరు హాజరైనారు,మొదటి విడత లో రెఫరల్ కేసుల జాబితాను సంబంధించిన సచివాలయం ఏ. ఎన్. ఎమ్ ను అడిగి తీసుకుని పరిశీలించారు. యాప్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా అని ఆరోగ్య మిత్ర,ఏ. ఎన్. ఎం లను అడిగి తెలుసుకుని నోట్ చేసుకున్నారు.కంటివెలుగు కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్ళ అద్దాల పంపిణీ ని యాప్ లో పరిశీలించారు. డ్రగ్ కౌంటర్ ను ,ల్యాబ్ పరిశీలించి ప్రోటోకాల్ ప్రకారం అన్ని మందులు ఉన్నాయా,పరీక్షలు అన్నీ చేస్తున్నారా అని విచారించి లబ్ధిదారులను అడిగి తెకుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన ఆరోగ్య శ్రీ కార్డ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రోటోకాల్ ప్రకారం క్యాంప్ నిర్వహణ కు చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. డాక్టర్ వై. ఎస్.ఆర్.ఆరోగ్య శ్రీ రాష్ట్ర కార్యనిర్వాహక అధికారి శ్రీ.డి.కే. బాలాజీ తొలిసారిగా అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన సందర్భంగా అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వాగ్గేయకారుడు అన్నమయ్య మెమొంటో ను బహుకరించి దుస్సాలువ తో సత్కరించటం జరిగింది. ఈకార్యక్రమంలో డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య, డి.సి.డాక్టర్ లోకవర్ధన్, ఎమ్.పి.డి.ఓ గంగయ్య,మెడికుర్తి వైద్యులు డాక్టర్ చిన్నారెడ్డెప్ప,స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ పవన్,డాక్టర్ సోమశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,టీమ్ లీడర్ జాకాఉల్లా,ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు,వాలంటీర్లు, పంచాయతీ రాజ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ పద్మజ,ఎమ్.పి.పి.నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అక్షర జ్ఞానాన్ని తెచ్చిన మహనీయుడు లూయి బ్రెయిలీ

## ఎస్ ఎస్ ఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి






కడప జనవరి 5 (తరణం విలేకరి)అంధులకు అక్షర జ్ఞానాన్ని తెచ్చిన మహనీయుడు లూయి బ్రెయిలీ అని సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం అందులో పాఠశాలలో లూయి బ్రెయిలీ 215వ జయంతి ఏపీ రాష్ట్ర రాయల్ అందుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మానసిక సామర్థ్యానికి అంగవైకల్యం అడ్డురాదని బ్రెయిలీ నిరూపించారని చెప్పారు. అంధుల కోసం కనిపెట్టిన లిపి ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ యుగములో బ్రెయిలీ లిపి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కంప్యూటర్ భాషకు అనుగుణంగా బ్రెయిలీ లిపి ఉందని చెప్పారు. దీనిని బట్టి బ్రెయిలీ ముందుచూపు ఎంతో అర్థమవుతుందన్నారు. లిపి వల్ల అందుల్లో విప్లవాత్మక మార్పు వచ్చిందని చెప్పారు. ఆయన గొప్పతనాన్ని గుర్తించి కరెన్సీ, పోస్టల్ స్టాంపులు ముద్రించారని తెలిపారు. విద్యాసంస్థలకు, పట్టణాలకు ఆయన పేరు పెట్టారని గుర్తు చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఎంతోమంది దివ్యాంగులకు కోట్లాది రూపాయలు వెచ్చించి పరికరాలు అందించామని పేర్కొన్నారు. వారికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య మాట్లాడుతూ బ్రెయిలీ ని గుర్తు చేసే విధంగా జయంతి వేడుకలు నిర్వహించారని అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రీడా, వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ శంకరాపురం అందులో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని వారికి అవసరమైన నాణ్యమైన విద్యా బోధనకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర రాయల అంధుల సంఘం అధ్యక్షులు బి. వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, కోశాధికారి రాజా, జాయింట్ సెక్రటరీ భాస్కర్, ఉపాధ్యక్షులు చౌడమ్మ, హాజరత్ అయ్యా, అందులు, అధికారులు పాల్గొన్నారు. అందుల విద్యార్థులకు అవసరమైన బహుమతులు ప్రధాన కోసం దాతలు రవీంద్రారెడ్డి నేత్రి బిల్డ్ కాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అదే విధంగా ఉమా వర్ధిని శ్రీనివాసరావు దంపతులు శ్రీ లక్ష్మీ మార్కెటింగ్ కడప సహాయ సహకారాలు అందించారు.

# భవిష్యత్తులో ధేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

## 18 ఏళ్లు నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

## జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్





అన్నమయ్య జనవరి 5( తరణం బ్యూరో) దేశభవిష్యత్తులో యువత పాత్ర చాలా కీలకమైందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. పేర్కొన్నారు.ఓటు హక్కు నమోదు, ఓటరు చైతన్యంపై శుక్రవారం రాయచోటి శ్రీసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, ఈనాడు-ఈటివి ఆధ్వర్యంలో 18 ఏళ్ల నిండిన యువత, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఆర్డీవో రంగస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేటప్పుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని ఆయన తెలిపారు. యువత ఓటు నమోదు చేసుకోవడంపై ఆసక్తి చూపడం లేదని, ఓటు హక్కు ఉన్నా వినియోగించుకోవడం లేదని కలెక్టరు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తును మార్చుకోవడానికి ఓటు హక్కు ఆయుధాన్ని రాజ్యాంగం ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కును వినియోగించుకోకుంటే కలిగే నష్టాలను వివరించారు. వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యం కావాలన్నారు. ఎన్నికలలో ప్రలోభాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు .ఎట్టి పరిస్థితుల్లో మిస్ కాకుండా ఓటు వేయాలి. చదువుకోని వారు, ముసలివారు కూడా ఓటు వేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో యువత ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా రాబోయే 5 సంవత్సరాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి మాట్లాడుతూ... ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ సక్రమంగా వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు కావాల్సిన ఆవశ్యకతను, ఓటు విలువ, ప్రాధాన్యత తెలుపుతూ... ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగపరుచుకోవాలని ఆర్డీఓ కోరారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ఓటరు చైతన్య కార్యక్రమాలలో యువత ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యువత ఓటరుగా నమోదు కావాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.ఓటు యొక్క విలువను ఓటరుగా ఎందుకు నమోదు కావాలి తదితర విషయాలపై కళాశాల విద్యార్థులు సదస్సులో వివరించారు. దేశ సైనికుల సంక్షేమ నిధి కొరకు కళాశాల తరఫున విద్యార్థులు సేకరించిన విరాళం రూ.30వేల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లాలో నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన లబ్ధిదారులకు రు.615.93 కోట్ల లబ్ధి

## జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్




అన్నమయ్య జనవరి 5 (తరణం బ్యూరో) శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లారాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండిహాజిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్, డిఆర్డిఏపిడి సత్యనారాయణ, జివిస్ డబ్ల్యు ఎస్ ఏఓ మనోహర్ రాజు, డ్వామా పిడి మద్దిలేటి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, మాట్లాడుతూ....జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారందరికీ నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో 15,802 మంది లబ్ధిదారులకు గాను రూ.615.93 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా26 మంది లబ్ధిదారులకు 6.24 లక్షలు, వైయస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 190 మందికి 28.50 లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 470 మందికి 47.00 లక్షలు, జగనన్న అమ్మఒడి ద్వారా 2480 మందికి 352.99 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర ద్వారా 155 మందికి 22.30 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా 62 మందికి 53.90 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం ద్వారా 58 మందికి 8.70 లక్షలు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో రైస్ కార్స్479 మందికి, ఆరోగ్యశ్రీ కార్డులు 2149 మందికి, హౌస్ సైట్ పట్టాలు 2923 మందికి, పెన్షన్ కార్డులు 3210 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన 15,802 మందికి రు.615.93 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

# టీడీపీ ఇంటింటి ప్రచారం

## బాబు షూరిటీ భవిష్యత్తుకు"గ్యారెంటి

కమలాపురం జనవరి 5(తరుణం విలేకరి)కమలాపురం మండలం పందిళ్ళపల్లెలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కడప పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఖాధర్ బాషా పాల్గొని ముఖ్యమంత్రి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు నాఅక్క చెల్లెలు, నా అన్నా తమ్ముళ్లు అని వారి కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ.సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పందిళ్ళపల్లె మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం..

**-జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్**
**-అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన ముఖ్యమంత్రి**
**-జిల్లాలో పలు పథకాలకు సంబంధించి.. 3,621 మంది లబ్దిదారులకు రూ.5.34 కోట్లు విడుదల**






కడప, జనవరి 5 (తరణం బ్యూరో): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చే లక్ష్యంతో.. ప్రజలకు సంతృప్త స్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని.. జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి... అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. విసి ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జేసీ గణేష్ కుమార్ తోపాటు పలు సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ధి పొందలేకపోయిన వివిధ పథకాలకు చెందిన 3,621 మంది లబ్దిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన రూ.5,34,89,971 లకు సంబందించిన మెగా చెక్కును.. జేసీ గణేష్ కుమార్ అధికారులతో కలిసి అందజేశారు.అనంతరం జేసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జిల్లాలో సంతృప్త స్థాయిలో అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా.. అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. అర్హులై ఉండి పలు కారణాలతో.. సంక్షేమ పథకాల లబ్ది పొందలేకపోయిన వారికి ప్రభుత్వం ద్వారా.. లబ్ది చేకూరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, ఆనంద్ నాయక్, సంబందిత సంక్షేమ శాఖల అధికారులు, లబ్దిదారులు తదితరులు హాజరయ్యారు.పలువురు లబ్ధిదారుల అభిప్రాయాలు. జగనన్న పాలన స్వర్ణయుగం అని చెప్పొచ్చు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, చేదోడు పథకాలు సాయంతో వ్యవసాయం, వృత్తి పనీ రెండు అందుతున్నాయి. జగనన్న పాలన రాష్ట్ర ప్రజలకు నిజంగా స్వర్ణయుగం అని చెప్పవచ్చు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న జగనన్న చేదోడు సాయం అందుకుంటున్నాను. మా బంధు వర్గం కూడా అన్ని సంక్షేమ పథకాలను అందుకుంటోంది. ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో కుటుంబాల్లో సంతోషాలు నింపారు. పేదల సంక్షేమం, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రికి జోహార్లు.నేతన్నలు ఆర్ధికంగా బలపడుతున్నారుప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకాల ద్వారా లబ్ది పొందుతున్నాను. ప్రస్తుతం జగనన్న అమ్మఒడి పథకం లబ్ది మొత్తాన్ని.. ముఖ్యమంత్రి ఈ రోజు వేశారు. కొన్ని కారణాల వల్ల మొదట్లో లబ్ది పొందలేకపోయిన వారికి మళ్లీ అవకాశం ఇచ్చి లబ్ది చేకూరుస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇచ్చిన హామీలకంటే అదనంగా అన్ని వర్గాల వారికీ సాయం అందుతోంది. మహిళల ఆత్మగౌరవం పెరిగింది..రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం.. ఏర్పడిన నాటినుండి మహిళల ఆత్మగౌరవం పెరిగింది. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన అన్నీ సేవలను ప్రభుత్వం అందిస్తోంది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే.. ఇలాంటి ముఖ్యమంత్రి 10 కాలాలు ఉండాలి. ఈ ప్రభుత్వంలో అమ్మఒడి, ఆసరా, చేదోడు లబ్దితో పాటు.. ఇంటి స్థలం కూడా లబ్ది పొందాను. పెండింగ్ లబ్ది అందుకోవడం సంతోషంగా ఉంది. పారదర్శకత అంటే ఏమిటో తెలుస్తోంది.జగనన్న ప్రభుత్వం వచ్చాక పారదర్శకత అంటే ఏమిటో తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, జగనన్న చేదోడు పథకాల లబ్ది అందుకోవడం సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఏ కొరత ఉండదు. ఇచ్చిన హామీలకంటే అదనంగా రైతులకు సాయం చేస్తుండటంతో.. రైతు లోకమంతా జగనన్నకు జై కొడుతోంది. జగనన్న ప్రభుత్వం వచ్చాక రైతులు కూడా దళారీ వ్యవస్థ నుండి నష్టపోకుండా బయట పడగలిగారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రావు



బ్రహ్మంగారి మఠం, జనవరి 05(తరణం విలేఖరి) : జగన్మాత శ్రీ ఈశ్వరి మహాదేవి ఆరాధన గురుపూజ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మఠాధిపతులు శ్రీ వీర శివ కుమార స్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హనుమంతరావు ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ రావు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారికి స్థానిక నాయకులు, ఆలయ యాజమాన్యం ఘన స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తరణం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన.. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ..

**వైకాపా నేత పొనక శివ కుమార్ రెడ్డి**




నెల్లూరు జనవరి 5(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో తరణం దిన పత్రిక క్యాలెండర్లను స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైకాపా నేత శివకుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ మాట్లాడుతూ.. తరణం తెలుగు దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని సమస్యలపై వార్తలు ప్రచురిస్తూన్న తరణం పేపర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుందని ఆమె వివరించారు. పత్రికలాల్లో వాస్తవాలను ప్రజల్లోకి,అధికారులు దృష్టికి తీసుకెళ్తుంది.తరణం దినపత్రిక ప్రజలు సమస్యలు పై వార్తలు ప్రచురించడంలో ముందుందన్నారు. పత్రిక దిన దినాభివృధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ క్యాలెంటర్ ఆవిష్కరణలో వైకాపా నాయకులు సాయి, ముని, తరణం పత్రిక ఉమ్మడి నెల్లూరు బ్యూరో వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డ నుంచి పండు ముదసలి వరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం.

**జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్.**
**మేనిఫెస్టోలో చెప్పిన మాటను వందశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్.**
**మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష.**






మదనపల్లి జనవరి 5, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పుట్టిన బిడ్డ నుంచి పండు ముదసలి వరకు అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రజలందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎమ్మెల్యే నవాజ్ భాష తెలిపారు. మదనపల్లి జడ్పీ హైస్కూల్లో వైయస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను మరియు కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద అట్టడుగు వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. జనవరి 1 నుంచి రూ 3 వేలకు పెంచిన పింఛన్లను అర్హులకు పంపిణీ చేస్తున్నాం. ఒక్క మదనపల్లి మండలం మున్సిపల్ గ్రామీణ ప్రాంతంలో దాదాపు 25 వేల మందికి పైగా అవ్వ తాతలు వితంతువులు వికలాంగులకు రూ.3 వేలకు పెంచిన పింఛన్ అందజేయడం జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ లబ్ధి అందుతోంది. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా 90 శాతం పథకాలు సచివాలయ ద్వారా అమలవుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్నకు చెబుదాం కార్యక్రమాల అమలు కొరకు జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లడం జరిగింది. ఇందులో వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించడంతోపాటు దాదాపు 2.50 లక్షల ఇళ్లకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. నాడు నేడు కార్యక్రమం కింద జిల్లాలో 3 వేల పాఠశాలలను అభివృద్ధి చేశాం. ప్రతి పేదవాడి పిల్లలు బాగా చదవాలనే ముఖ్యమంత్రి ఆశయం. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ పాద యాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసి, మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను వందశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుంది. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితంగా ఉండేవి. మేనిఫెస్టోలో చెప్పినవి చెప్పనివి కూడా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్. చెప్పిన మాట ప్రకారం 3 వేలకు పెంచిన పెన్షన్ను అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగులకు అందిస్తున్నాం. ప్రతి పేదవాడి జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారు. గడపగడపకు వెళ్లి ప్రజల కష్టాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు అందజేశాం. గత 40 ఏళ్లలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలకు సుపరిపాలనతో పాటు పారదర్శకంగా లంచాలు, సిఫారసులకు తావు లేకుండా నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారు. మదనపల్లి మున్సిపాలిటీలో 15 వేల మందికి ఇళ్లు ఇవ్వడం జరిగింది. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ. 1.80 లక్షలు మంజూరు చేశారు. అలాగే దాదాపు నాలుగు, ఐదు లక్షల విలువ చేసే ఇంటి స్థలం ఇచ్చాం. పేద ప్రజల పక్షాన అండగా నిలబడుతున్న ప్రభుత్వానికి ప్రజలు ఆశీర్వాదం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వైయస్సార్ పెన్షన్ కానుక కింద మదనపల్లి పట్టణ పరిధిలోని 11304 మంది లబ్ధిదారులకు రూ.3,41,80,000లు, గ్రామీణ ప్రాంతంలోని 14166 మంది లబ్ధిదారులకు రూ.4.12కోట్ల విలువైన మెగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ షమీం అస్లాం, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్టేట్ డైరెక్టర్ ఆనంద సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా చలపతి, నూర్ ఆజాం, ఎంపీపీ చందన రెడ్డమ్మ, ఆర్డీవో మురళి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహసిల్దారు మహబూబ్ చాంద్, ఎంపీడీఓ భాను ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకున్యాయమైన ధరను ఇప్పించండి.





కమలాపురం, జనవరి 5, (తరణం విలేకరి) కమలాపురం మండలంలోని బైపాస్ రోడ్డు విషయంలోదాదాపు 13 ఏళ్ల క్రితం పెద్దచెప్పలి బైపాస్ నుంచి చిన్నచెప్పలి వరకు అక్కడి నుంచి ఆయ్యవారిపల్లె వరకు రోడ్డు విస్తరణకు మా భూములు తీసుకుని రోడ్డు వేశారు. ఇంత వరకు నష్టపరిహారం అందించలేదు. ఇపుడైనా న్యాయమైన ధర నిర్ణయించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు. శుక్రవారం,స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాధిత రైతులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ధర కంటే పెంచి సెంటు ధర రూ.4,500 నిర్ణయించామని అనడంతో చివరకు రూ.10వేలు అయినా ఇప్పించాలని కోరడంతో జిల్లా కలెక్టర్తో మాట్లాడి రూ.5 వేలు ఇచ్చేలా చూస్తానని అనడంతో ఇప్పటికే ఏళ్లు గడిచిందని వడ్డీ కూడా రాదని వాపోయారు. ఏదో ఒక దర చేసి డబ్బులు అందించేటట్లు చూడాలని కోరడంతో అందుకు ఆర్డీవో సమ్మతించారు. తహసీల్దార్ సరస్వతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.